# ఆవుపాలు

నేను ఉదయం వీధి గుమ్మంలో పళ్ళు తోము కుంటూ చూశానా దృశ్యాన్ని.

గుమ్మంలో పాలు పితుకుతున్నాదు ఒక నలభై అయిదేళ్ళ పల్లెటూరివాడు. పాలు పితుకుతున్నప్పుడు వచ్చే 'సుయ్ సుయ్' మన్న శబ్దం లయబద్ధంగా వినవస్తోంది. అయితే విచిత్రమేమిటంటే ఆ ఆవు పై నుంచి కాళ్ళ వరకూ ఒక దుప్పటి కప్పి వుంది. అంటే ఆవు తల తప్ప ఇంకేమీ కనబడడం లేదన్నమాట. మిగతా శరీరమంతా దుప్పటి లోపల వుంది. పాలు పితికే వాడి చేతులు ఆ దుప్పటిలోనే కదులుతున్నాయి. పాలు పోసే గుండిగ కూడా రెండు ముణుకుల మధ్యన చేర్చి ఆ దుప్పటి లోపలనే వుంచాడు పాలవాడు.

ఏమిటీ వింత పద్ధతని పాలవాడిని అడుగుదామనుకున్నాను. కాని ఇంతలో పీతాంబరం బావ కూడా పళ్ళు తోముకుందికి బయటికి రావడంతో అతడినే అడిగాను నా సందేహాన్ని.

"అదా! సహజంగా పాలిచ్చే ఆవులకు రకరకాల అలవాట్లుంటాయి. కొన్ని ఆవులు కుడితి తాగుతూనే పాలిస్తాయి. ఒక్కొక్క ఆవు రోజూ ఒకడు పితికితేనే పాలిస్తుంది. మరెవ్వర్నీ పొదుగు దగ్గరకు కూడా రానివ్వదు. ఒక్కొక్క ఆవు తన పెయ్యని నాకుతూనే పాలిస్తుంది. ఇలా పల్లెటూళ్ళలో పాలిచ్చే ఆవులకు రకరకాల అలవాట్లుంటాయి. కాని ఆ కిష్టుడిగాడి ఆవుకి సిగ్గెక్కువట. పాలు పితుకుతున్నప్పుడు ఎవరైనా చూస్తే దానికి నచ్చదట. ఎవరైనా చూసేలా పాలు పితికితే వాడి మొహం మీద తంతుంది. అందుకే అలా దుప్పటి కప్పి పాలు పితుకుతాడు. మన వాకిట్లోనే పాలు పితికి నాలు గిళ్ళకీ పోసి వెళ్ళిపోతుంటాడు" చెప్పాదు పీతాంబరం బావ.



ఈ అలవాటు నాకు విచిత్రంగా అనిపించింది. మర్నాడు అదే సమయానికి పళ్ళు తోముకుంటున్నాను. ఇంతలో ఊహించని సంఘటన జరిగింది. పెద్ద పెట్టున గాలి వీచడంతో దుప్పటి ఎగిరి పోయింది. అప్పుడు ఆశ్చర్యంతో నా కళ్ళు పెద్ద వయ్యాయి. గుండిగ పూర్తిగా పాలతో నిండి పోయింది. పాలు పితకడం ప్రారంభించి రెండు నిమిషాలు కూడా కాలేదు. అప్పుడే గుండిగ ఎలా నిండిపోయింది? అదికాదు నా ఆశ్చర్యానికి కారణం. కిష్టుదు కంగారుగా మళ్ళీ దుప్పటి తెచ్చి దాని మీద కప్పాదు.

నేను కిష్టుడి దగ్గరికెళ్ళి కోపంగా అడిగాను— "ఏమిటీ మోసం?"

కిష్టుదు భయపడి నా కాళ్ళు పట్టుకుని అన్నాడు. "బాబ్బాబు. మీకు దండం పెడతాను. దయుంచి ఇప్పుడు చూసింది ఎవరికీ చెప్పకండి. ఇక్కడ ఆవు పాలకి గిరాకీ ఎక్కువ. గేదెపాలకి ధర పలకదు. నాకు గేదెలు తప్ప ఆవులు లేవు. ఇదిగో... దీన్ని మచ్చిక చేసుకుని నాటకం ఆడుతున్నాను"

"మరి... పాలు...?" ఆశ్చర్యంగా అడిగాను.

"ఇవి గేదె పాలే... ఇంటి నుంచి తెచ్చి ఇక్కడ పితికినట్టు నటిస్తాను."

"మరి ఆ పాలు పితికిన శబ్దం?"

పెదాలు కదలకుండా ఆశబ్దం నోటితో చేసి చూపించాడు.

నాకు మరి నవ్వాగలేదు. నేనీ మోసానికి ఏకైక సాక్షిని. అయినా ఎవరికీ చెప్పలేదు. కారణం- నేనా ఇంటికి చుట్టపు చూపుగా వచ్చిన తాత్కాలిక అతిథిని.

పని పూర్తయ్యాక కిష్టుదు నడిపించుకు పోయాడు తన ఆవుని- కాదు 'ఆవు' అని అతదు ప్రజలను నమ్మించిన 'ఎద్దు'ని.

— సోమయాజుల సోదరులు


## మొటిమల నివారణకు సరికొత్త ఔషధి!

ప్రస్తుత ఆయుర్వేద ఔషధాల మార్కెట్‌ను పరిశీలిస్తే మనకు ఈ మధ్య బాగా కనిపించేవి ఆయుర్వేద క్రీములు. "శ్రీతులసి" ఆయుర్వేదిక్ క్రీము ప్రస్తుత మార్కెట్‌ను ఆకట్టుకుంది. తులసిలో గల ఆయుర్వేద గుణాలని ఔషధ రూపంలో పొందుపరిచి తయారు చేసినదే "శ్రీతులసి" ఆయుర్వేదిక్ క్రీమ్.

మొటిమలపై శ్రీతులసి ఆయింట్‌మెంట్‌ని మృదువుగా రాసినట్లయితే మొటిమలను సులువుగా నివారించవచ్చు. చర్మంపై కోతలు, గాయాలు ఏర్పడినట్లైతే వెంటనే శ్రీతులసి ఆయింట్‌మెంట్ అప్లై చేయండి. గాయం తగిలిన ప్రదేశానికి ముందుగా చల్లదనాన్ని చేకూర్చి ఉపశమనం కలిగిస్తుంది. తరువాత తులసిలో గల ఆయుర్వేద గుణాలు గాయం లోపలకి పోయి గాయం త్వరగా సమసిపోయేలా చేస్తాయి.

తులసిలో గల ప్రత్యేక గుణాలు-

ఇతర క్రీములని వాడినప్పుడు చేతికి జిడ్డుగా వుంటుంది. కాని శ్రీతులసిని వాడినప్పుడు మాత్రం చేతికి ఏ మాత్రం జిడ్డు కాదు.

ఈ ఆయింట్‌మెంట్‌ని ఒక నిర్ణీత కాలం క్రమం తప్పకుండా వాడినట్లయితే మొటిమలు, గాయాలు, కోతలు తగ్గిన పిదప ఏర్పడే మచ్చలను చర్మంతో కలిసిపోయేలా చేస్తుంది. ప్రతి మెడికల్ షాపులోనూ లేదా జనరల్ స్టోర్స్‌లోనూ మీకు అందుబాటులో అతి తక్కువ ధరకే లభిస్తుంది శ్రీతులసి. ఇతర క్రీములతో పోలిస్తే ధర అతి తక్కువ. మీరు పొందే ఫలితం ఎక్కువ.

